## పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ

**పత్రికా ప్రకటన** **తేది.24.10.2021.**

## <u>గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 5కె రన్ ద్వారా అవగాహనా కార్యక్రమం</u>

ది.24.10.2021వ తేదీన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ 5కె రన్ కార్యక్రమాన్ని విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద నుండి సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్ వరకు నిర్విహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లా అండ్ ఆర్డర్ అడిషనల్ డి.జి. డా॥ శ్రీ రవిశంకర్ ఐయనార్, ఐ.పి.ఎస్., గారు , డా॥ సుమిత్రా శంకర్ గారు, ఏ.పి.ఎస్.పి. బెటాలియన్ అడిషనల్ డి.జి. డా॥ శ్రీ శంఖబ్రతా బాగ్చి, ఐ.పి.ఎస్., గారు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు, రిటైర్డ్ ఐ.పి.ఎస్., ఓ.ఎస్.డి. శ్రీ రామకృష్ణ గారు, ఈస్ట్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధన్ రాజు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. కుమారి ఉదయరాణి, 16వ ఏ.పి.ఎస్.పి. బెటాలియన్ కమాండెంట్ కుమారి రజిత గారు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ అధినేత శ్రీ సుజాతారావు రిటైర్డ్ ఐ.పి.ఎస్. గారు, హాజరైనారు.

ఈ సందర్భంగా క్యాన్సర్‌కు బయపడాల్సిన అవసరం లేదని అధునిక సమాజంలో వైద్య సదుపాయాలు మరియు మందులు చాలా వచ్చాయని, ముందుగానే క్యాన్సర్ లక్షణాలను గుర్తించి త్వరితగతిన వైద్యులను సంప్రదించి వారు చూపిన సలహాలకు తగ్గట్టుగా చికిత్స చేయించుకుని మందులు వాడటం వలన దానిని పూర్తిగా నిర్మూలించవచ్చునని, ముఖ్యంగా ప్రతి ఒక్కరు సరైన పండ్లు, కూరగాయలు వంటి ఆహార పదార్థాలు తీసుకుకోవడం, శారీరక వ్యాయాం చేయడం వలన క్యాన్సర్‌ను ఎదుర్కొనవచ్చునని, మరీ ముఖ్యంగా మద్యం, దూమపానం మరియు ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటే క్యాన్సర్‌ను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని పావురాలు, బెలూన్‌లను వదిలి, ముఖ్యఅతిథులుగా విచ్చేసిన లా అండ్ ఆర్డర్ అడిషనల్ డి.జి. డా॥ శ్రీ రవిశంకర్ ఐయనార్, ఐ.పి.ఎస్., గారు క్యాన్సర్ 5కె రన్‌ను జండాను ఊపి ప్రారంభించారు. ఈ 5కె రన్ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ రన్ నందు విజేతలకు బహుమతులు కూడా అందజేయడం జరిగింది.

అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్ నందు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ సర్కార్, స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి. శ్రీ లక్ష్మీపతి, ఏ.సి.పి.లు శ్రీ హనుమంతరావు, శ్రీ రమేష్ బాబు, శ్రీ ఖాదర్ బాషా, శ్రీ వి.వి.నాయుడు, శ్రీ చెంచి రెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు, ఆర్.ఐలు, ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐలు మరియు మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --